News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :196 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 22, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



లండన్‌లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించిన

# సిఎం రేవంత్ రెడ్డి

లండన్‌లో ఆగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అమెరికా పర్యటనకు కేంద్ర అనుమతి నిరాకరణ

తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సిఎం రేవంత్‌రెడ్డి

లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రపంచంలోనే అత్యంత పురాతన, ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో ఒకటైన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించారు. దాదాపు 900 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ విశ్వవిద్యాలయంలో శుక్రవారం సీఎం ప్రతినిధి బృందంతో కలిసి పర్యటించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లావాట్‌నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను కూడా ముఖ్యమంత్రి సందర్శించారు. ఆక్స్‌ఫర్డ్ అనుబంధ విద్యాసంస్థల్లోని నూతన సంస్థల్లో ఇది ఒకటి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాయా ట్యూడర్, ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీ తెలంగాణ ప్రతినిధి బృందాన్ని క్యాంపస్‌లో కలిశారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి భారతదేశంతోనూ ప్రత్యేక అనుబంధం ఉందని.. మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ ఆక్స్‌ఫర్డ్‌లో విద్యాభ్యాసం చేశారని మిగతా 2లో..

## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

అందుకే సీఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మిగతా 2లో..




సీకే న్యూస్ ఖమ్మం : రేషన్ షాపుల్లో లబ్ధిదారుల కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయడంతో షాపుల వద్ద భారీగా రద్దీ ఏర్పడుతోంది. బియ్యం కోసం ఉదయం నుంచే లబ్ధిదారులు క్యూలలో నిలబడుతుండగా.. సర్వర్ సమస్యలు, ఈ--పాస్ యంత్రాల సాంకేతిక ఇబ్బందులు, బయోమెట్రిక్ నమోదు ఆలస్యం వంటి సమస్యలు వారి సహనాన్ని పరీక్షిస్తున్నాయి.

## నెలకు ఒకసారి బదులు.. మూడుసార్లు వేలిముద్ర

సాధారణంగా ఒక నెల రేషన్ బియ్యం తీసుకునే సమయంలో లబ్ధిదారుడు ఒకసారి వేలిముద్ర వేయాల్సి ఉంటుంది. అయితే మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయడంతో మూడు నెలలకు సంబంధించి వేలిముద్ర ప్రక్రియను పూర్తి చేయాల్సి వస్తోంది. ఒకే సమయంలో మూడుసార్లు వేలిముద్ర వేయడం, ప్రతి దశలో సర్వర్‌తో అనుసంధానం కావాల్సి రావడంతో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని లబ్ధిదారులు చెబుతున్నారు.

ఒక్కసారి వేలిముద్ర వేసిన తర్వాత సర్వర్ స్పందించకపోతే.. తదుపరి ప్రక్రియ పూర్తయ్యే వరకు లబ్ధిదారుడు అక్కడే వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. సర్వర్ ఎప్పుడు పనిచేస్తుందో తెలియక గంటల తరబడి రేషన్ షాపుల వద్దే ఉండాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వర్ సమస్య కారణంగా ప్రక్రియ మధ్యలో ఆగిపోతే మళ్లీ ప్రయత్నించాల్సి రావడంతో క్యూలో ఉన్న వారి సంఖ్య మరింత పెరుగుతోంది.

### పనులు మానుకుని క్యూలో..

రోజువారీ కూలీ పనులు చేసుకునే కుటుంబాలకు ఈ పరిస్థితి తీవ్ర ఇబ్బందిగా మారింది. ఉదయం రేషన్ కోసం షాపు వద్దకు వచ్చిన వారు మధ్యాహ్నం వరకు అక్కడే ఉండాల్సి వస్తుండడంతో ఆ రోజు కూలీ పనికి వెళ్లలేకపోతున్నామని చెబుతున్నారు. రేషన్ కోసం వేచి ఉండటంతో ఒకరోజు ఆదాయం కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, చిన్న పిల్లలతో వచ్చే కుటుంబాలు ఎక్కువసేపు నిలబడలేక ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ షాపుల వద్ద కూర్చునే సౌకర్యాలు లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.

### బియ్యం తీసుకున్నాక మరో సమస్య

మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి తీసుకోవడం మరో సమస్యగా మారింది. రేషన్ షాపు నుంచి బియ్యం బస్తాలను ఇంటికి తరలించేందుకు లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, ఒంటరిగా ఉండే మహిళలు, దివ్యాంగులు బియ్యం మోయలేక ఇతరుల సహాయం తీసుకోవాల్సి వస్తోంది.

రేషన్ షాపు ఇంటికి దూరంగా ఉన్నవారు ఆటోలు, ఇతర రవాణా వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో ఉచితంగా అందాల్సిన రేషన్ బియ్యాన్ని ఇంటికి తీసుకెళ్లేందుకే అదనపు రవాణా ఖర్చు భరించాల్సి వస్తోందని లబ్ధిదారులు చెబుతున్నారు. మూడు నెలల బియ్యం ఒకేసారి కావడంతో బరువు ఎక్కువగా ఉండి మోసుకెళ్లడం మరింత కష్టంగా మారిందని అంటున్నారు.

### ఎండ.. వర్షం కురిసినా క్యూల్లోనే నిరీక్షణ

రేషన్ షాపుల వద్ద సరైన నీడ, కూర్చునే సదుపాయం, తాగునీటి ఏర్పాట్లు లేకపోవడం కూడా లబ్ధిదారులకు ఇబ్బందిగా మారుతోంది. ఎండ తీవ్రంగా ఉన్నా, వర్షం కురిసినా గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. కొన్ని ప్రాంతాల్లో క్యూలు రోడ్ల వరకు విస్తరించడంతో వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.

### సర్వర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలి

మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో సర్వర్, ఈ--పాస్ యంత్రాలపై భారం పెరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. సర్వర్ పనిచేయని సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, రేషన్ షాపుల వద్ద అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బియ్యం పంపిణీ ప్రక్రియను క్రమబద్ధీకరించి రద్దీని తగ్గించాలని, వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. రేషన్ బియ్యం అందించడం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ.. దాన్ని పొందేందుకు ప్రజలు పనులు మానుకుని గంటల తరబడి క్యూలో నిలబడటం, సాంకేతిక సమస్యలతో వేచి చూడటం, చివరకు బియ్యాన్ని ఇంటికి తీసుకెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడటం అధికారుల దృష్టికి రావాల్సిన అంశమని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.



# ఫలించిన రాహుల్ పోరాటం

పెల్లెట్ గన్ కాల్పులపై ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదు

పెల్లెట్ షెల్స్ పై రాహుల్ గాంధీ మెరుపు ధర్నా

రాహుల్‌కు కాంగ్రెస్ నేతల మద్దతు, తీవ్ర ఆగ్రహం

ఎఫ్ఐఆర్ నమోదుతో ధర్నా ముగించిన రాహుల్

కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ విపక్షనేత రాహుల్ గాంధీ పోరాటం ఫలించింది. రాహల్ పోరాటానికి కేంద్రం మెడలు వంచింది. రాహుల్ ధర్నాకి తలొగ్గిన ఢిల్లీ పోలీసులు జంతర్ మంతర్ దగ్గర సీజేపీ చలో పార్లమెంట్ నిరసనల్లో పెల్లెట్ గన్ కాల్పులపై ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నీట్ యూజీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జులై 20న విద్యార్థులు చలో పార్లమెంట్ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారు. నిరసనకారులపై పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పె÷-లలెట్ గన్స్ ప్రయోగించారు. సాహిల్ లోచబ్ అనే నిరసనకారుడు పె÷-లలెట్ గన్ కాల్పుల వల్ల తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేయలేదు. దీంతో సాహిల్ లోచబ్ శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆశ్రయించాడు. మిగతా 2లో..

## మరోమారు జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత

కుల ఆధారిత రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసన

రంగంలోకి పోలీసులు, కేంద్ర బలగాలు!

పారామిలిటరీ దళాల భారీ మోహరింపు

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరోసారి తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రస్తుత కుల ఆధారిత రిజర్వేషన్ల విధానానికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు జంతర్ మంతర్ వద్దకు చేరుకొని నిరసనలు తెలిపారు. రిజర్వేషన్ వ్యవస్థను సమీక్షించాలని, రిజర్వేషన్లలో సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఆందోళన కార్యక్రమానికి ఎలాంటి ముందస్తు అనుమతులు మిగతా 2లో..

## ఇమ్రాన్ ఆరోగ్యం జైలులో క్షీణిస్తోంది

తక్షణమే సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించండి

పాకిస్తాన్ మాజీ ప్రధాని ఆరోగ్యంపై సుప్రీం ఆందోళన!

ఆసుపత్రికి ఇమ్రాన్ ను తరలించాలని ఆదేశం

ఇస్లామాబాద్‌లోని ఆసుపత్రికి భాద్రత మధ్య తరలింపు



పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి , పాకిస్తాన్ తెహ్రిక్ ఏ ఇన్సాప్ పార్టీ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలు నుంచి ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ ఆసుపత్రికి అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించారు. పాకిస్తాన్ అత్యున్నత మిగతా 2లో..




## హైకోర్టులోనే పరిష్కరించుకోండి

రాయదుర్గం భూముల వేలానికి తొలగిన అడ్డంకి

కేసులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకణ

హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు సూచన

రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం పక్రియలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. టీజీఐఐసీ నిర్వహిస్తున్న భూముల వేలంపై జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. వేలం పక్రియను సవాలు చేస్తూ జువ్వాడి ప్రణయ్ సింహారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏదైనా అభ్యంతరం ఉంటే హైకోర్టులోనే

### ఎకరా రూ.264 కోట్లు!..

రాయదుర్గం భూములకు రికార్డు ధర

వేలంలో ఎకరాకు 264 కోట్లకు అమ్మకం

నగరంలోని రాయదుర్గంలో ఎకరం భూమి రికార్డు ధర పలికింది. పాన్‌మక్తాలో సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ శుక్రవారం వేలం నిర్వహించింది. ఈ వేలంలో ఎకరా రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని సొంతం చేసుకుంది. మొత్తం 5.25 ఎకరాలనూ వివరాలు 2లో..



## గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

అధికారులకు సంజయ్ జాజు ఆదేశం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మిగతా 2లో..

# నల్గొండ నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డికి మధిర స్విమ్మర్స్ ఘన నివాళి.



**మధిర ఆగస్టు 21(సికె న్యూస్) ప్రతినిధి** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి రూపారెడ్డి మృతికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఆత్మకు శాంతి చేకూరాలని . రూపా రెడ్డి సేవలు చిరస్మరణీయం ఆమె మృతి విద్యారంగానికి తీరని లోటు అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయులు బూస కోటేశ్వరరావు,యరమల కోటారెడ్డి, లెక్చరర్ ఆల ప్రసాద్ మాట్లాడుతూ రూపారెడ్డి విద్యారంగానికి అందించిన సేవలు, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషి మరువలేనిది, పేర్కొన్నారు. ఆమె మృతి విద్యారంగానికి, సమాజానికి తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పల్లపోతుల ప్రసాద రావు,జంగా శ్రీనివాస్‌రెడ్డి,తూములూరి రాజా, మాటూరుపేట మాజీ ఎంపీటీసీ సర్పంచ్ రావూరి రాము,శీలం శ్రీనివాసరెడ్డి (ఎన్ఎస్ఆర్),చల్లా సత్యనారాయణ, గొల్లపల్లి శ్రీనివాసచారి, కస్తాల సతీష్, పిల్లి నరసింహారావు, ఏలూరు దుర్గాప్రసాద్, కంచిపోగు ఆదం, మేకల ఉపేంద్ర, మాచర్ల శ్రీనివాసరావు, షేక్ జానీ, ఎర్రి వీరయ్య, వేమిరెడ్డి పిచ్చిరెడ్డి, ఫైర్ కలర్స్ పాషా, గద్దల కోటయ్య, శాఖమూడి బ్రహ్మయ్య, గుర్రాల జనార్దన్‌రెడ్డి, బండారు నరసింహారావు, జనగాం వెంకన్న, అర్జున్, బోడపాటి వెంకటేశ్వరరావు, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# మార్కెట్ యార్డ్ మూడవ సర్వసభ్య సమావేశం

- యూరియా పై, ప్రజలు ఆందోళన చెందవద్దు
- చైర్మన్ వెంగళరావు



**ఆగస్టు 21 (సీ కే న్యూస్ ) చేగుంట:**చేగుంట మండల కేంద్రంలోని గల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు అధ్యక్షతన మూడవ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చేగుంట మార్కెట్ యార్డ్ లోని ఆవరణలోని మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చడం లక్ష్యం ఓపెన్ కల్లాల వద్ద షెడ్డు నిర్మాణం, అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం, మిషన్ల షెడ్, వాటర్ ప్లాంట్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులపై తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. అలానే మార్కెట్‌లో యూరియా కొరత, బ్లాక్ మార్కెట్ సమాచారంపై అధికారులతో మాట్లాడామని తెలిపారు, రైతులు ఆందోళన చెందకుండా యాప్‌లో బుకింగ్‌కు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధుల సహాయం తీసుకోవాలని, అక్రమ నిల్వలపై నిఘా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, మార్కెట్ కమిటీ సెక్రటరీ పి. జాన్ వెస్లీ, డైరెక్టర్లు లక్ష్మి, కాశబోయిన శ్రీనివాస్, ఎండి మొజమిల్, సిరిగోజి నర్సింలు, అన్నం ఆంజనేయులు, రఫీక్, రమేష్, లక్ష్మణ్, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఓపెన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ హోరాహోరీగా ప్రారంభం



**సీకే న్యూస్ ఆగస్టు 21 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**అమికల్ స్పోర్ట్స్ అకాడమీ, నిర్వహిస్తున్న హైదరాబాద్ గచ్చిబౌలిలోని,జి.ఎం.సి.బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ప్రపంచ ఓపెన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్, జె.ఆర్. ఇంటర్నేషనల్ టైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో మొదటి రోజు పోటీలు అత్యంత ఉత్సాహంగా, హోరాహోరీగా ప్రారంభమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుండి రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది మంది సబ్-జూనియర్, కేడెట్, జూనియర్, సీనియర్ క్రీడాకారులు తమ అద్భుతమైన కిక్స్ పంచ్‌లతో మొదటి రోజే సత్తా చాటారు.ప్రతి విభాగంలోనూ హోరాహోరీ పోరుదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన యువ తైక్వాండో క్రీడాకారులు పతకాల కోసంతీవ్రంగాతలపడ్డారు.క్యోరుగి (స్పారింగ్) విభాగంలో క్రీడాకారులు చూపిన దూకుడు, చురుకుదనం ప్రేక్షకులను ఎంతగానోఆకట్టుకున్నాయి.ఆరంభం నుంచే ప్రతి రౌండ్‌లోనూ నువ్వా నేనా అన్నట్లుగా పోటీలు సాగాయి.నిర్వాహకులు టెక్నికల్ డైరెక్టర్, మేనేజర్,రాజు రాథోడ్, అఫీషియల్స్ గ్రాండ్ మాస్టర్ ఏం.జయంత్ రెడ్డి పర్యవేక్షణలో మ్యాచ్‌లు నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా కొనసాగాయి.

# నాచారం వద్ద ఇనుప చువ్వల చోరీ.. ఇద్దరి అరెస్ట్

**దొంగిలించిన 50 కిలోల ఇనుప చువ్వలు, ఆటో స్వాధీనం**

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఆగస్టు 21 2026**: ఏన్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఇనుప చువ్వలను చోరీ చేసిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి దొంగిలించిన సుమారు 50 కిలోల ఇనుప చువ్వల ముక్కలతో పాటు చోరీకి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నాచారం గ్రామ శివారులో చోటుచేసుకున్న ఈ ఘటనపై పోలీసులు చాకచక్యంగా దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకోవడంతో చోరీ కేసు కొలిక్కి వచ్చింది.

**బ్రిడ్జి నిర్మాణ ప్రాంతంలో చోరీ**

ఏన్కూరు మండలం నాచారం గ్రామ శివారులో బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. నిర్మాణ పనులకు అవసరమైన ఇనుప చువ్వలను బ్రిడ్జి సమీపంలో నిల్వ ఉంచారు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇనుప చువ్వలను చోరీ చేసినట్లు ఈ నెల 19న మధ్యాహ్నం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**పక్కా సమాచారంతో పట్టుకున్న పోలీసులు**

చోరీకి సంబంధించిన ఆధారాలను సేకరించిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా శుక్రవారం దొంగిలించిన ఇనుప చువ్వలను ఆటోలో తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నాచారం గ్రామ శివారులోని బ్రిడ్జి నిర్మాణ ప్రాంతం నుంచి ఇనుప చువ్వలను చోరీ చేసినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

**50 కిలోల ఇనుప చువ్వలు స్వాధీనం**




పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులను బేతాలపాడు గ్రామానికి చెందిన చింతల సాయి గణేష్ (22), శ్రీకాకుళం జిల్లా ఇబ్రహీంబాదుకు చెందిన కిల్లి వెంకటేష్ (25)గా గుర్తించారు. వారి వద్ద నుంచి సుమారు 50 కిలోల ఇనుప చువ్వల ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. చోరీ చేసిన సామగ్రిని తరలించేందుకు ఉపయోగించిన ఆటోను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**కేసు దర్యాప్తు కొనసాగింపు**

నిందితులను అదుపులోకి తీసుకుని చోరీకి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ఘటనలో మరెవరైనా ఉన్నారా? గతంలో కూడా ఇలాంటి చోరీలకు పాల్పడ్డారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిర్మాణ ప్రాంతాల్లో విలువైన సామగ్రిని భద్రంగా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల సంచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

ఈ సందర్భంగా కల్లూరు సబ్‌డివిజన్ ఏసీపీ వసుంధర యాదవ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఏన్కూరు పోలీసులు కేసును దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. కేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# చేగుంట టి,ఆర్,పి మండల అధ్యక్షులుగా, మాజీ ఉద్యమ నేత బుచ్చన్న గారి కిషన్ గౌడ్,

**పార్టీ జెండా ఆవిష్కరణ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**ఆగస్టు 21 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల పరిధిలోని కిష్టాపూర్, బోనాల గ్రామాలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభువు జారీ చేసిన ఉత్తర్వులను ఇప్పటివరకు బయటకు రాకుండా దాచిపెట్టారని, ఆకాలం నాటి కోటి ఎకరాల భూములను కొన్ని వర్గాల వారే అనుభవిస్తున్నారని ఆరోపించారు. తమ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ భూములను బీసీ వర్గాలకు పంచిపెడతామని స్పష్టం చేశారు. గతంలో దుబ్బాక నియోజకవర్గ శాసనసభ్యుడిగా పనిచేసిన దివంగత నేత ఐరేని లింగయ్య సేవలను గుర్తు చేసుకుంటూ, రాబోయే శాసనసభ ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన అభ్యర్థిని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పార్టీనీ ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ వారు సూచించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల్, టి,ఆర్,పి చేగుంట మండల్ అధ్యక్షులు బుచ్చన్న గారి కిషన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జనగామ యాద గౌడ్, పార్టీ నాయకులు సిద్దక్క, రవీందర్, సురేష్, నరసింహ, రమేష్ యాదవ్, లతక్క, సుధాకర్, నవాజ్, ప్రవీణ్, నర్సింగ్, భిక్షపతి, గౌతమ్, శ్వేత, యాదగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువతను విస్మరిస్తే పాలకులకు పతనం తప్పదు

**దిమాగీ నక్సల్స్ వ్యాఖ్యలు మోదీ అసహనానికి నిదర్శనం -- కూనంనేని సాంబశివరావు**




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : యువతను విస్మరిస్తే పాలకులకు పతనం తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు క్షీణించి దేశంలో నిరుద్యోగం పెరుగుతోందని, ఉపాధి లేక యువశక్తి నిర్వీర్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

చింతకాని మండలం కొదుమూరు గ్రామంలోని పగడాల భరత్ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఖమ్మం జిల్లా 25వ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహాసభకు ముందు వందలాది మంది యువకులతో గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏఐవైఎఫ్ పతాకాన్ని కొండపర్తి గోవిందరావు, అమరవీరుల స్థూపాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ జనాభాలో సగభాగం ఉన్న యువత తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. పోరాటం ద్వారానే హక్కులను సాధించుకోవచ్చున్నారు. సమాజాన్ని మార్చగలిగే శక్తి యువతకు ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా జెన్-జీ యువత ప్రశ్నించే తత్వంతో ముందుకు వస్తుండటంతో పాలకుల్లో అసహనం పెరుగుతోందని విమర్శించారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'దిమాగీ నక్సల్స్' వంటి పదాలను తెరపైకి తీసుకురావడం ప్రశ్నించే యువతను భయపెట్టే ప్రయత్నమేనని కూనంనేని ఆరోపించారు. భావజాలాన్ని అణచివేయడానికి నిర్బంధాలు, హింస వంటి చర్యలకు పాలకులు పాల్పడే ప్రమాదం ఉందని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను కూడా తొలగిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసం పనిచేస్తోందని ఆరోపించారు.మారుతున్న సామాజిక, రాజకీయ పరిణామాలను యువత నిరంతరం అధ్యయనం చేయాలని, పోరాట తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. యువత సైద్ధాంతిక, నైతిక, శారీరక బలాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

**పోరాటాల కాణాచి ఏఐవైఎఫ్**

భారతదేశ యువజన ఉద్యమాలకు ఏఐవైఎఫ్ దిక్సూచిగా నిలుస్తోందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలివుల్లా ఖాద్రి, కల్లూరి ధర్మేంద్ర అన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి కల్పనపై పాలకులు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు.మహాసభలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, నానబాల రామకృష్ణ తదితరులు ప్రసంగించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, షేక్ జానీమియా, ఏపూరి లతాదేవి, బీజే క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లికార్జునరావు, కూచిపూడి రవి, ఆహ్వాన సంఘం అధ్యక్షులు కొల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దూసరి గోపాలరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామకృష్ణ, లక్ష్మణ్, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, శ్రావణ్, చింతల రమేష్, కొల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# పోమాల్ పల్లి గ్రామంలో హై మాస్ట్ లైట్స్ ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో హైమాస్ట్ లైట్ ఏర్పాటు



**షాద్ నగర్ నియోజకవర్గ సీ కే న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 21** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై స్థానిక సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తమ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,లింగం దాన సర్పంచ్ నాగిల్ల వెంకటేష్,భైర్కాన్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్,మాజీ సర్పంచులు,తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,ఆంజనేయులు యాదవ్,గోపాల్ నాయక్,క్రిష్ణయ్య ,మాజీ ఎంపిటిసి కోటేశ్వర్,ఉపసర్పంచులు యారం రామ్ రెడ్డి,సహదేవ్,నరేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్లు సుదర్శన్ గుప్త,నాయకులు బద్రు నాయుక్,తుకారాం,సత్యనారాయణ, మురళి,అశోక్,జగన్ రెడ్డి,క్రిష్ణ,యాదగిరి సాయిరాం,సత్యనారాయణ,వేములనర్వ మల్లేష్,శేఖర్,మల్లెష్,శశి, చింటు,పోమాల్ పల్లి వార్డు సభ్యులు అనిత కృష్ణయ్య, జంగయ్య,రాములమ్మ బాలయ్య,రాఘవేందర్,వరలక్ష్మిరోషయ్య,దాసరి యాదమ్మనరసింహులు,గ్రామస్తులు బండ క్రిష్ణ యాదవ్,యాదయ్య మీసాల జగన్ శ్రీకాంత్,మల్లేష్,మరియు మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

**మల్దకల్ ఆగస్టు 21 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం విఠలాపురం

గ్రామ పంచాయతీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు సరికొత్త స్మార్ట్ పీవీసీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగుతోంది. గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, సెక్రటరీ చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ఈ నూతన కార్డులను అందజేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఈ స్మార్ట్ పీవీసీ కార్డులు ఏటీఎం ( ఏ టీ ఎం)కార్డు తరహాలో పటిష్టంగా ఉండి, ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని వారు పేర్కొన్నారు. డిజిటల్ ఫీచర్లతో కూడిన ఈ కార్డుల ద్వారా భవిష్యత్తులో రేషన్ సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా, సులభంగా మారుతుందని ప్రజాప్రతినిధులు తెలిపారు.

గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ స్మార్ట్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం చట్టసభల్లో ప్రజల పక్షాన పోరాటం చేస్తా

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో
- స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నవీన్ రెడ్డి కి వినతి పత్రం అందజేత



**సి కే న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 21:**రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ,కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ఏకో టౌన్ పేరుతో డంపింగ్ యార్డు ను ఏర్పాటు చేయడం కోసం 86 ఎకరాల భూమిని జీహెచ్ఎంసీ కి బదలాయిస్తూ జీవో ఆర్టీ నెంబర్ 641ని తీసుకువచ్చిందని,ఈ జీవో రద్దు కోసం చట్టసభల్లో ప్రజల పక్షానా పోరాటం చేయాలని సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (జాఇఎా జీూజ) నాయకులు స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నవీన్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అడజేశారు.
ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ...
సిద్దాపూర్ గ్రామం పచ్చని పంట పొలాలతో కళకళలాడుతూ ఉంటుందనీ, ఈ ప్రాంతం కూరగాయల ఉత్పత్తికి ప్రసిద్ధి. జిల్లాలో ఎక్కడా లేని పశు సంపద ఈ ప్రాంతం యొక్క సొత్తు, ఇక్కడి ప్రజానీకం వ్యవసాయం మరియు పాడి సంపద మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ప్రాంతంలో అమెజాన్, నాట్కో, ఎమ్ఎసెన్, మైక్రోసాఫ్ట్, పోకర్న లాంటి పేరెన్నిక గల భారీ పరిశ్రమలు ఉన్నాయి. ముస్లీంలు మరియు హిందువులు పవిత్రంగా భావించే జహంగీర్ పీర్ దర్గా
అలానే అనేక ప్రాచీన దేవాలయాల పవిత్రతకు ఈ డంపింగ్ యార్డు వలన భంగం వాటిల్లుతుందనీ అన్నారు. సిద్దాపూర్ తో పాటు సుమారు 50 గ్రామాల ప్రజల జీవన విధానం పై ప్రభావం చూపే ఈ డంపు యార్డు ను రద్దు చేయాలని, జీవో ఆర్టీ నెంబర్ 641 ను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం పై ప్రజల పక్షాన చట్ట సభల్లో పోరాటం చేయాలని కోరారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్లపుడూ ప్రజలా పక్షాన నిలబడతా అని, సిద్దాపూర్ లో డంపింగ్ యార్డు రద్దు కోసం ప్రస్తుతం జరుగుతున్న పోరాటం సరిపోదని, పోరాటాన్ని ఉధృతం చేయాలని జేఏసీ నాయకులను కోరారు.జేఏసీ ఎలాంటి పోరాట కార్యక్రమాలు నిర్వహించినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ప్రజలు స్వేచ్ఛందంగా పోరాటంలోకి వచ్చేవిధంగా జేఏసీ కృషి చేయాలని,రాజకీయాలకు అతీతంగా యువతను ఈ ఉద్యమంలోకి వచ్చేవిధంగా అవగాహన కల్పించాలని, రాష్ట్రంలో రాజకీయ భవిషత్ యువతదే అన్నారు.జేఏసీ కోరిన విధంగా చట్ట సభలో సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం ప్రభుత్వం పై పోరాటం చేస్తానని మాట ఇస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (జాఇఎా జీూజ) చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్,కో ఆర్డినేటర్ తిరుమలయ్య,కో చైర్మన్లు బోధనం శ్రీనివాస్ రెడ్డి, వడ్డే బాలయ్య, ఈశ్వర్ నాయక్, భూక్యా రజిత కో కన్వీనర్లు రవీంద్రనాథ్, అర్జునప్పు, శ్రీకాంత్, ఆకాష్ నాయక్, మహేష్, సలహాదారులు అబ్దుల్ రబ్ జామి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, మహేష్, రవి, శ్రీను, పాండు తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన సర్పంచుల సంఘం నాయకులు

- కరెంట్ షాక్‌తో తల్లి బ్రెయిన్ స్ట్రోక్‌తో తమ్ముడి మృతి
- కొత్తూరు మండల డిప్యూటీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆరోగ్యం కుటుంబానికి పరామర్శ



**షాద్ నగర్ నియోజకవర్గ సి కే న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 21:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల డిప్యూటీ సర్పంచ్‌ల ఫోరం కొత్తూరు మండల అధ్యక్షుడు ఆరోగ్యం కుటుంబంలో వరుస విషాదాలు చోటుచేసుకోవడంతో సర్పంచుల సంఘం నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు ఆరోగ్యం తల్లి ఇటీవల కరెంట్ షాక్‌కు గురై మృతి చెందగా కుటుంబంలో ఆ విషాదం నుంచి తేరుకోకముందే ఆయన తమ్ముడు బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది
విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోవర్ధన్, ఫరూక్‌నగర్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉప సర్పంచుల ఫోరం అధికార ప్రతినిధి అభినవ్,కొత్తూరు మండల డిప్యూటీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆరోగ్యం తదితరులు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు కష్టకాలంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు వరుసగా ఇద్దరు కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరమని ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని కుటుంబ సభ్యులకు దేవుడు ప్రసాదించాలని వారు కోరారు.

## రామాలయంలో సహస్ర కలిశాభిషేకం నిర్వహించిన చింతకాని గ్రామస్తులు

- పాల్గొన్న చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు
- గుడి చైర్మన్ ఎండపల్లి శ్రీనివాస్





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామ రామాలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి జన్మదిన మహోత్సవ సందర్భంగా వారి దగ్గర ఉన్నటువంటి శ్రీ కోదండ రామస్వామికి ప్రతి దీపావళి రోజున అభిషేకం చేయడం జరుగుతుంది.అలా చేసినటువంటి కలశాన్ని ప్రతి ఒక గ్రామానికి శ్రీరామ హృదయం అనే గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టి ప్రతి ఒక్క కుటుంబం నుంచి ప్రతి ఒక్క గ్రామంలో ఆ శ్రీరామ హృదయ కలశంలో ఒక పిరికెడు బియ్యాన్ని పంపించడం జరుగుతుంది ఇందులో భాగంగానే చింతకాని రామాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.
కార్యక్రమంలో ఫణిహారం శ్రీనివాస చార్యులు, తాటికొండ రామకృష్ణ, కోలా నాగేశ్వరరావు, బండి శ్రీను,గంధసిరి శ్రీను, బుచ్చయ్య,నారపోగు రామకృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## జగన్నాధపురం గ్రామంలో నర్సరీ మొక్కలు పంపిణీ కార్యక్రమం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జగన్నాధపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నర్సరీ మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తాళ్లూరి సప్న ప్రారంభించారు.
సర్పంచ్ మాట్లాడుతూ: గ్రామంలో పచ్చదనం పెంపొందించడం పర్యావరణ పరిరక్షణ ప్రోత్సహించడం లక్ష్యంగా గ్రామ ప్రజలకు వివిధ రకాల నర్సరీ మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలను తమ ఇల్లు పరిసరాలలో నాటి వాటిని సురక్షించి గ్రామాన్ని మరింత పచ్చగా. తీర్చిదిద్దాలని సర్పంచ్ కోరారు.
మొక్కలు నాటడం పర్యావరణాన్ని కాపాడుకుందాం
మన ఊరు -మన పచ్చదనం
మన గ్రామం జగనాధపురం
ఈ కార్యక్రమానికి. మత్తేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. వార్డ్ మెంబర్ తోటకూరి హరీష్. పంచాయతీ కార్యదర్శి కృష్ణమాచారి. గ్రామ శాఖ అధ్యక్షుడు వజ్రాల వెంకటేశ్వర్లు. ఫీల్డ్ అసిస్టెంట్ నాగలక్ష్మి. కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్. మండేపూడి కిషన్ రావు. అరువురి వెంకటేశ్వర్లు. ఎర్రమల ప్రసాద్. కోలేటి రామచంద్రయ్య.అమర్నాథ్. తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాము చేసిన మున్సిపల్ కమిషనర్ సాహితి



- పేదోడి కళ్ళల్లో ఆనందమే లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్
- కొత్తూర్ తండాలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన
- మున్సిపల్ కమిషనర్ సాహితి
- ఇంటి ఆడపడుచుకు సారే అందజేసిన జాండగూడెం సుదర్శన్ గౌడ్

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 21:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సాహితి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ తర్య నాయక్,మాజీ సర్పంచ్ జగన్,కాంగ్రెస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందూరి శ్రీనివాస్,గోవిందు నాయక్,చిలకమర్రి నరసింహ, యువ నాయకుడు నవీన్ చారి,అంజి నాయక్,హసన్, తుప్పర బాలరాజు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఫేజ్-2పై బీజేపీ కార్యాలయంలో కీలక సమావేశం




**ఆదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి..**
ఎస్ఐఆర్ ఫేజ్-2 విజయవంతం చేయాలి.. బీజేపీ శ్రేణులకు పతంగే బ్రహ్మానంద్ పిలుపు
బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ గారిని సన్మానించిన జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఎస్ఐఆర్ ఫేజ్-2కు సంబంధించిన ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ఫేజ్-2 కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.
పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తూ ఎస్ఐఆర్ ఫేజ్-2 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని బ్రహ్మానంద్ సూచించారు.
ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపల్లి రాజు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సుమన్ జాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు అంటె ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వాగ్మారే శైలేందర్ జిల్లా నాయకులు మండల అధ్యక్షుడు మండల నాయకులు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎంటీసీ, జెండర్ రిసర్చ్ సెంటర్ ను ప్రారంభించిన గౌరవ బోత్ మీూూ శ్రీ. అనిల్ జాదవ్ గారు.!!



**నేరడిగొండ. సి.కే న్యూస్**
నేరడిగొండ అభివృద్ధిలో మరో ముందడుగు ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం
నేరడిగొండ మండల కేంద్రంలో సీఎంటీసీ మరియు జెండర్ రిసర్చ్ సెంటర్‌ను గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు ఈ రోజు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహిళలు, యువతకు అవసరమైన సేవలు, పరిశోధన, అవగాహన కార్యక్రమాలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలకు అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.
ప్రజల అవసరాలను గుర్తించి, అందుబాటులోకి వస్తున్న ప్రతి సదుపాయాన్ని ప్రజలకు అంకితం చేస్తూ అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి గారు మరియూ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.!!

## రిపోర్టర్ సత్యానందం కుటుంబానికి ఆర్థిక చేయూత

- పిల్లల భవిష్యత్తు కోసం రూ.4.50 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన రిపోర్టర్ మంద సత్యానందం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి మిత్రులు, దాతలు ఆర్థిక చేయూత అందించారు. యూటీఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు ఆధ్వర్యంలో "సత్యానందం కుటుంబానికి ఆర్థిక చేయూత" పేరుతో ఏర్పాటు చేసిన గ్రూపు ద్వారా సుమారు 200 మంది దాతల నుంచి రూ. 4,52,000 సేకరించారు.
సేకరించిన మొత్తాన్ని సత్యానందం ముగ్గురు పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడేలా శు క్రవారం లక్ష్మీపురం సొసైటీలో వారి పేర్లపై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అనంతరం ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను కుటుంబ సభ్యులకు సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు, సర్పంచ్ మంద కరుణ, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సత్యానందం అకాల మరణంతో ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దాతలు మానవతా దృక్పథంతో స్పందించి తమ వంతు సహాయం అందించడం అభినందనీయమన్నారు. దాతలు అందించిన మొత్తాన్ని పిల్లల చదువులు, భవిష్యత్తుకు భరోసాగా ఉండే విధంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని నిర్ణయించామని తెలిపారు.
కష్టకాలంలో ఒక కుటుంబానికి మిత్రులు, దాతలు అండగా నిలవడం మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. సత్యానందం కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్క దాతకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వల్లంకొండ సురేష్, కొమ్ము శ్రీనివాసరావు, ఇరుగు జానేష్, తమ్మారపు లక్ష్మణరావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, ఎర్రబోయిన అప్పారావు, నల్లమోతు నాగేశ్వరరావు, ముత్తరపు రవి, మంద జాన్, కల్యాణపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవిశ్రీ గార్డెన్ లో బుర్ర నిర్మల నరసింహ కుమారుని వివాహానికి హాజరైన జిల్లా నాయకులు వాకిటి అనంతరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా బుర్ర నిర్మల నరసింహ యాదవ్ కుమారుడు బాలకృష్ణ యాదవ్,కోడలు త్రిష వివాహం వేడుక ఘనంగా నిర్వహించినారు, ఈ వివాహ కార్యక్రమంలో బంధుమిత్రులు కుల బాంధవులు జిల్లా నాయకులు మండల నాయకులు నూతి రమేష్ గరిస రవి పలుసం సతీష్ జక్కజంగారెడ్డి బండారు నరసింహారెడ్డి గొద్దేటి సత్యం యాదవ్ చెన్నయ్య బండి రవి బండారు మహిపాల్ రెడ్డి వీరారెడ్డి ఎలిమినేటి సురేష్ జక్కుల నరసింహ యాదవ్ చిన్న బండారు నరసింహారెడ్డి దామెర అంజయ్య వేముల అనిల్ చిలుక మర్రి భాస్కర్ బాసాని శ్రీను గోద్దేటి యాదయ్య మచ్చ గిరి రమేష్ సార్ ఆరూరు గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

# నీటి వనరులపై కలెక్టర్ ఆరా

- నీటి వృథాకు చెక్.. తాగునీటికి ప్రాధాన్యం
- సాగర్ కాలువలోకి చేరుతున్న గోదావరి జలాలను పరిశీలించిన కలెక్టర్ దివాకర్
- 52వ రెగ్యులేటర్, సిరిపురం మేజర్ కాలువ, జన్నారం నిమ్మవాగు పరిశీలన
- సీతారామ కాలువ ద్వారా వస్తున్న గోదావరి జలాలపై అధికారులతో సమీక్ష




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 21 2026:** ఏన్కూర్ మండల పరిధిలోని సీతారామ కాలువ ద్వారా సాగర్ కాలువలోకి చేరుతున్న గోదావరి జలాల పరిస్థితిని జిల్లా కలెక్టర్ దివాకర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 52వ రెగ్యులేటర్, సిరిపురం మేజర్ కాలువ ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్ నీటి ప్రవాహాన్ని స్వయంగా పరిశీలించి, ప్రస్తుతం కాలువలోకి వస్తున్న నీటి పరిమాణం, లభ్యత, ప్రవాహ పరిస్థితులపై నీటిపారుదల శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సీతారామ కాలువ ద్వారా సాగర్ కాలువలోకి చేరుతున్న గోదావరి జలాలను సాగు, తాగునీటి అవసరాలకు సమర్థవంతంగా వినియోగించేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగాన్ని పర్యవేక్షించాలని సూచించారు.

కాలువల్లో నీటి ప్రవాహం కొనసాగుతున్న సమయంలో రెగ్యులేటర్లు, కాలువల వద్ద సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, ఎక్కడైనా నీటి వృథా, లీకేజీలు లేదా ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడితే వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ఆయకట్టు ప్రాంతాలకు అవసరమైన మేరకు నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

జన్నారం నిమ్మవాగు పరిశీలన

అనంతరం జన్నారం వద్ద ఉన్న నిమ్మవాగును పరిశీలించారు. నిమ్మవాగులోని నీటి ప్రవాహం, అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ఆయకట్టు ప్రాంతాలకు నీటి సరఫరా తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రానున్న రోజుల్లో నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.

ప్రస్తుతం గోదావరి జలాలు సాగర్ కాలువలోకి చేరుతున్న నేపథ్యంలో నీటి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని, తాగునీటికి అవసరమైన ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా నీటిని పొదుపుగా వినియోగిస్తూ నీటి వృథాను అరికట్టేందుకు సహకరించాలని కోరారు.

కాలువలు, రెగ్యులేటర్లు, వాగుల వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నీటి పరిస్థితిపై నిరంతరం నివేదికలు తీసుకుంటూ, అవసరాన్ని బట్టి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సీఈ వాసంతి, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ బాబురావు, డీఈఈలు ఆనంద్, కిషోర్, ఏఈఈలు, ఇతర నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలు

**సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (ప్రతినిధి:దుర్గం మురళి ఆగష్టు 21** మహబూబాబాద్ :కొత్తగూడ జోన్ టెన్త్, ఇంటర్, కోర్సుల కోసం కొత్తగూడ +ూయి ఎౌ మీూా , దీ కొత్తగూడ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆ స్కూల్ ఎ వీ ,ఞ, సారయ్య , అసిస్టెంట్ కోఆర్డినేటర్ రేగ పాపయ్య పేర్కొన్నారు మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు బడిమధ్య మానివేసినోళ్లు ఓపెన్ టెన్త్ ఇంటర్ కోసం తమ దరఖాస్తులను అందజేయాలని అన్నారు అర్హతలు కలిగిన వారు ఆధార్ కార్డు, విద్యార్థి చివరగా చదివిన ఎజ మెమో, స్టడీ సర్టిఫికెట్, రెండు ఫోటోలు, పుట్టిన తేది సర్టిఫికెట్లను జత చేసి దరఖాస్తు చేసుకునేవారు ఈ నెల 31 వ తారీకు వరకు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ కావున మీరు ఈ ఫోన్ నెంబర్ 8897974469 కోసం పూర్తి వివరాలకు ఈ ఫోన్ నెంబర్ కి ఫోన్ చేయగలరని తెలియజేశారు

## హనుమాన్ ఆలయ కలశ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్..!!

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన బోత్ ఎమ్మెల్యే



**నేరడిగొండ సి కె న్యూస్..**నేరడిగొండ మండలంలోని కోర్టికల్ గ్రామంలో నిర్వహించిన హనుమాన్ ఆలయ కలశ పూజ కార్యక్రమంలో గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కలశ పూజలో పాల్గొని హనుమంతుడి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. ఆధ్యాత్మికత, భక్తి మనలో ఐక్యతను, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమం మండలనాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.!!

## పవనంపల్లిలో ఆరు నెలలుగా చీకట్లోనే..
## రాజకీయ వివాదంతో నిలిచిన వీధి దీపాల పనులు!....



**మల్దకల్ ఆగస్టు 21 :** జోగులాంబ గద్వాల జిల్లా మదనకల్ మండలం పవనంపల్లి గ్రామంలో గత ఆరు నెలలుగా గ్రామంలో వీధి దీపాలు వెలగకపోవడంతో పవనంపల్లి గ్రామ ప్రజలు తీవ్ర అంధకారంలో మగ్గుతున్నారు. చీకటి కారణంగా రాత్రి వేళల్లో ప్రజలు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు రాకపోకలు సాగించడానికి తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామస్తులు పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

సర్పంచ్, విద్యుత్ శాఖ అధికారుల వివరణ

ఈ సమస్యపై గ్రామ సర్పంచ్ రాజేశ్వరి రామాంజనేయులు మరియు విద్యుత్ శాఖ ఏఈ (రాజు) అధికారులు స్పందించారు. గ్రామాభివృద్ధిని కాంక్షించి తాము వీధి దీపాల పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నప్పటికీ, ప్రతిపక్ష (ఆపోజిట్) పార్టీ నాయకులు కావాలనే రాజకీయ కక్షలతో అడ్డుపడుతున్నారని వారు ఆరోపించారు. రాజకీయ స్వలాభం కోసం అధికార పార్టీ పనులను సాగనివ్వకుండా అడ్డంకులు సృష్టిస్తూ, గ్రామాన్ని వెనుకబాటుకు గురిచేస్తున్నారని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామస్థుల ఆవేదన

ఎన్నికలు ముగిసినా ఇంకా రాజకీయ వివాదాలతో ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయడం ఏంటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. చీకటిని ఆసరాగా చేసుకుని దొంగతనాలు జరిగే ప్రమాదం ఉందని, అలాగే విషసర్పాలు, తేళ్ల భయంతో రాత్రి పూట ఇళ్ల నుంచి బయటకు రావడానికే భయపడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, జిల్లా కలెక్టర్ మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని పవనంపల్లి గ్రామానికి వీధి దీపాలను పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## నిరుపేదలకు సీఎం సహా నిధి ఎంతో మేలు, సర్పంచ్ మద్దెల వనజ స్వామి,



**ఆగష్టు 21 (సీ కే న్యూస్) చేగుంట** దౌల్తాబాద్ గొడుగుపల్లి గ్రామ నికి చెందిన పిట్ల స్వామి కి రోడ్డు ప్రమాదంలో గాయాలై హాస్పిటల్ లో చేరగా ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు చేసుకోగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి కృషితో వారికి పిట్ల స్వామికి 60000 రూపాయల చొప్పున రెండు చెక్ లు మంజూరు చేయడం జరిగింది, వారికి స్థానిక సర్పంచ్ మద్దెల వనజ స్వామి, చెక్ అందజేశారు, వారు మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాల శేఖర్ రెడ్డి మద్దెల మల్లేష్ నల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు,

## టి,ఆర్,పి పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు సాధికారత సాధ్యం,

- వ్యవస్థాపకులు తిరుమల్ మల్లన్న
- పార్టీ జెండా ఆవిష్కరణ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**ఆగస్టు 21 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండల పరిధిలోని కిష్టాపూర్, బోనాల గ్రామాలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభువు జారీ చేసిన ఉత్తర్వులను ఇప్పటివరకు బయటకు రాకుండా దాచిపెట్టారని, ఆకాలం నాటి కోటి ఎకరాల భూములను కొన్ని వర్గాల వారే అనుభవిస్తున్నారని ఆరోపించారు. తమ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ భూములను బీసీ వర్గాలకు పంచిపెడతామని స్పష్టం చేశారు. గతంలో దుబ్బాక నియోజకవర్గ శాసనసభ్యుడిగా పనిచేసిన దివంగత నేత ఐరేని లింగయ్య సేవలను గుర్తు చేసుకుంటూ, రాబోయే శాసనసభ ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన అభ్యర్థిని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పార్టీనీ ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ వారు సూచించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల్, టి,ఆర్,పి చేగుంట మండల్ అధ్యక్షులు బుచ్చన్న గారి కిషన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జనగామ యాద గౌడ్, పార్టీ నాయకులు సిద్దక్క రవీందర్, సురేష్, నరసింహ, రమేష్ యాదవ్, లతక్క, సుధాకర్, నవాజ్, ప్రవీణ్, నర్సింగ్, భిక్షపతి, గౌతమ్, శ్వేత, యాదగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 23 న నల్ల పోచమ్మ జాతర చేగుంటలో



**ఆగష్టు 21 సీ కే న్యూస్ చేగుంట:**చేగుంట మండల కేంద్రంలో ఈనెల 23 న చేగుంటలోని మాదిగ గల నల్ల పోచమ్మ మహోత్సవ జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు, ఉదయం 10 గంటల నుంచి అమ్మవారికి బోనాలు ఊరేగింపు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మహోత్సవాన్ని విజయవంతం చేయగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు, ఈ కార్యక్రమంలో బక్క మైసయ్య.డప్పు చంద్రయ్య. బక్క చిన్న నరసింహులు. ఎర్ర యాదగిరి. కట్ట గణేష్. ఎర్ర శ్రావణ్. బక్క బాబు. ఎర్ర నాగులు. ఎర్ర నరసింహులు. ఆగం. రాజు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక

పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి



**సైకే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి , ఆగస్టు 21:**కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ గ్రామాన పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం గాజీపూర్, బండపల్లి, ఖానాపూర్, తింసాన్ పల్లి, గోపాల్‌పూర్, రుద్రారం గ్రామాల్లో గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నికలను నిర్వహించారు.

ఈ సందర్భంగా పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పెద్దేముల్ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కమిటీల ఏర్పాటు చేపడుతున్నామని తెలిపారు. బూత్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చురుకైన కార్యకర్తలకు బాధ్యతలు అప్పగిస్తూ పార్టీని మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా గాజీపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జన్ముల కృష్ణ, తింసాన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎండి. హానీష్, గోపాల్‌పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పెద్దకుర్వ మల్లప్ప, రుద్రారం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా హరిజన నర్సింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజీపూర్ నారాయణ రెడ్డి, ఎన్.ఎల్లారెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా, ఉప్పరి మల్లేశం, గాజీపూర్ నసీర్, నారాయణ గౌడ్, ఎండి. రియాజ్, తట్టేపల్లి కే. నర్సింహులు, జగన్, గాజీపూర్ లాల్ రెడ్డి, శ్రావణ్ కుమార్, డివై. నర్సింహులు, శంకర్ నాయక్, జైపాల్ రెడ్డి, కే. గోపాల్, కుర్వ శ్రీనివాస్, సాబెర్, సోహెల్, పడగాల్ల రాజు, హర్ష వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు బోయిని మహేష్ కుమార్, బోయిని బిచ్చన్న, ఆయా గ్రామాల సర్పంచులు పట్లోళ్ల హేమలత రెడ్డి, గుడిసె చంద్రకళ శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో అమ్మవారి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగిన వరలక్ష్మీ వ్రతాలు

- ఈ వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న కొత్తూరు మున్సిపల్ మాజీ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 21**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో అమ్మవారి దేవాలయంలో కొత్తూరు మున్సిపల్ మాజీ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం ఘనంగా జరిగాయి. ఈ రథంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతం ప్రతి హిందువు జరుపుకోవాలని సూచించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వరలక్ష్మీ వ్రతం చేయడం వలన హిందూ సాంప్రదాయాలు అభివృద్ధితో పాటు శుభకార్యాలు కూడా జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కేంద్రం పరిధిలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మి పూజలో పాల్గొన్నారు అని అన్నారు

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి...



**మల్దకల్ ఆగస్టు 21 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో శుక్రవారం డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వై. శైలజ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శైలజ రెడ్డి మాట్లాడుతూ, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాపల కర్రెన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, జీపీఓ రంగన్న, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏల్కూర్ లోఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...



**మల్దకల్ ఆగస్టు 21 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఏల్కూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్ మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ సుభావతి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రజాప్రతినిధులు, అధికారులు చేతుల మీదుగా నూతన పివిసి (ాఎజ) స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. పాత కాగితపు కార్డుల స్థానంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సరికొత్త పీవీసీ స్మార్ట్ కార్డులను తీసుకొచ్చిందని తెలిపారు. ఏటీఎం కార్డు సైజులో ఉండే ఈ కార్డులు త్వరగా పాడవకుండా, చిరిగిపోకుండా సుదీర్ఘకాలం మన్నుతాయని పేర్కొన్నారు.

అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ కార్డుల వెనుక భాగంలో ప్రత్యేక క్యూఆర్ (ఉ=) కోడ్ ఉంటుందని వివరించారు. దీని ద్వారా లబ్ధిదారుల వివరాలు, పొందే రేషన్ సరుకుల సమాచారాన్ని సులభంగా తెలుసుకోవచ్చుని డిజిటల్ సేవల ప్రాధాన్యతను కొనియాడారు. లబ్ధిదారులకు ఈ స్మార్ట్ కార్డులను పూర్తిగా ఉచితంగానే పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, రేషన్ డీలర్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీలిపల్లిలో జోరుగా సాగుతున్న పీవీసీ రేషన్ కార్డుల పంపిణీ...



**మల్దకల్ ఆగస్టు 21:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నీలిపల్లి గ్రామలోని అర్హులైన లబ్ధిదారులకు సరికొత్త స్మార్ట్ పీవీసీ (ాఎజ) రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగుతోంది. గ్రామ సర్పంచ్ డి.కె. శ్రీదేవి ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రటరీ (కార్యదర్శి) చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఈ నూతన కార్డులను అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ స్మార్ట్ పీవీసీ కార్డులు పాత కాగితపు కార్డుల కంటే ఎంతో మన్నికగా ఉంటాయని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఆధునిక క్యూఆర్ కోడ్, భద్రతా ఫీచర్లతో కూడిన ఈ కార్డుల ద్వారా ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ సేవలు మరింత సులభతరం అవుతాయని సర్పంచ్ డి.కె. శ్రీదేవి ఆంజనేయులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్డులు అందుకున్న గ్రామ ప్రజలు ప్రభుత్వం మరియు స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వం నిర్ధారించిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...



**మల్దకల్ ఆగస్టు 21 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెన్ దొడ్డి గ్రామలోని అర్హులైన లబ్ధిదారులకు సరికొత్త స్మార్ట్ పీవీసీ (ాఎజ) రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగుతోంది. గ్రామ సర్పంచ్ పార్వతమ్మ నాగన్న ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చేతుల మీదుగా లబ్ధిదారులందరికీ ఈ నూతన కార్డులను అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న ఈ సరికొత్త పీవీసీ కార్డులు ఏటీఎం కార్డు తరహాలో ఎంతో మన్నికగా ఉంటాయని, పాత కాగితపు కార్డుల వలె త్వరగా పాడయ్యే అవకాశం ఉండదని పేర్కొన్నారు. ఆధునిక సెక్యూరిటీ ఫీచర్లతో కూడిన ఈ స్మార్ట్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ సేవలు ప్రజలకు మరింత సులభతరం మరియు పారదర్శకంగా మారుతాయని తెలిపారు.

గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ స్మార్ట్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి(సెక్రటరీ),వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# 35 గ్రామ కమిటీల ఏర్పాటు.. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

- కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలే కీలకం
- 35 గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు పూర్తి
- మిగిలిన మూడు గ్రామాల్లో త్వరలో కమిటీ లను పూర్తి చేస్తాం
- విలేఖరుల సమావేశంలో పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి



**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 21:**కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం సాయంత్రం తన నివాసంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు,పార్టీ బలోపేతం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై పలు అంశాలను వెల్లడించారు.గత 7,8 రోజులుగా పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తున్నామని మహిపాల్ రెడ్డి తెలిపారు.కందనెల్లి నుంచి ప్రారంభించి రుద్రారం వరకు మండలంలోని మొత్తం 38 గ్రామపంచాయతీల్లో పర్యటించి ఇప్పటివరకు 35 గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని చెప్పారు.మరో 03 గ్రామపంచాయతీల్లో కమిటీల ఏర్పాటు పెండింగ్‌లో ఉందని, త్వరలో ఆయా గ్రామాలకు మరోసారి వెళ్లి గ్రామ కమిటీలను ఎన్నుకుంటామని తెలిపారు.

### పోటీ ఉన్నా సమన్వయంతో ఎన్నికలు

మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో గ్రామ కమిటీ అధ్యక్ష పదవికి పలువురు పోటీకి వచ్చినప్పటికీ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తల సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేశామని మహిపాల్ రెడ్డి అన్నారు.తట్టేపల్లి గ్రామ కమిటీ అధ్యక్ష పదవికి 05 మంది , జనగాంలో 02, కందనెల్లి తండాలో 05 మంది పోటీకి రావడంతో ఆ మూడు గ్రామాల్లో గ్రామ కమిటీ లను ఎన్నిక జరుగలేదని,త్వరలో ఆ గ్రామాల్లో కూడా పర్యటించి అవి కూడా పూర్తి చేస్తామని అన్నారు.ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వివరించే సామర్థ్యం ఉన్న నాయకులను ఆచితూచి నూతనంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎంపిక చేశామని చెప్పారు.

### ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పాటు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, భవిష్యత్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనులను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలకు పి.మహిపాల్ రెడ్డి సూచించారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రజలకు చేరేలా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు.

### సమిష్టి కృషితో కమిటీల ఏర్పాటు

పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమిష్టి కృషితో పాటు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్ అందించిన సహాయ సహకారాలతో పెద్దేముల్ మండలంలో 35 గ్రామపంచాయతీల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయగలిగామని పి.మహిపాల్ రెడ్డి తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం మరింత పెంచుకుని కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామని అన్నారు.

### 10 వేల మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలి

2023 అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దేముల్ మండలం నుంచి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి సుమారు వెయ్యి ఓట్ల మెజార్టీ లభించిందని మహిపాల్ రెడ్డి గుర్తుచేశారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో మనోహర్ రెడ్డికి 10 వేల మెజార్టీ వచ్చేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.రానున్న రెండు సంవత్సరాల్లో తాండూరు నియోజకవర్గంతో పాటు పెద్దేముల్ మండలంలోని గ్రామాల రూపురేఖలు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మారుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని మహిపాల్ రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.గోపాల్,ఎన్. ఎల్లారెడ్డి,పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా,గాజీపూర్ నసీరొద్దీన్, ఉప్పరి మల్లేషం, మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి,నారాయణ గౌడ్, గాజీపూర్ లాల్ రెడ్డి,నాగి రెడ్డి,తట్టేపల్లి జగన్,తట్టేపల్లి కే.నర్సింహులు, ఎండి.రియాజ్, శ్రావణ్ కుమార్, హర్ష వర్ధన్ రెడ్డి, కుర్వ శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, శంకర్ నాయక్,సాబెర్, సోహెల్, పడగాళ్ళ రాజు, హన్మంతు, చంద్రశేఖర్, కుమ్మరి సాయిలు,ఫెరోజ్,రుద్రారం గ్రామ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో బీ.ఆర్.ఎస్‌కు అండగా లక్ష్మణ్‌బాబు దంపతులు.

- "ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం.."
- "అధికార పార్టీపై లక్ష్మణ్‌బాబు కీలక వ్యాఖ్యలు."
- "జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్ బాబు సేవలు అమోహం."
- "సర్పంచ్‌గా శ్రీలతకు ప్రజాదరణ.!"
- "అధికార పార్టీ నాయకులకు చెమటలు పట్టిస్తున్న లక్ష్మణ్ బాబు ప్రశ్నలు"
- "ఎన్నికల్లో ప్రజలే తీర్పు ఇస్తారు.!"
- "అభివృద్ధి పేరుతో రాజకీయ పర్యటనలు చేస్తున్నారంటూ ఆరోపణ.?"
- "ఆరు గ్యారంటీలపై ప్రజల తరపున కారు పార్టీ ప్రశ్నలు.!"
- "ప్రజలే అంతిమ నిర్ణేతలు.!"



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్."** ములుగు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, ఆయన సతీమణి, ఏటూరునాగారం సర్పంచ్ శ్రీలత చేస్తున్న సేవలు పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు.

బీ.ఆర్.ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్‌బాబు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై గళమెత్తుతూ, బాధితులకు అండగా నిలుస్తున్నారని పేర్కొంటున్నారు. ప్రజల హక్కులు, అభివృద్ధి, సంక్షేమం, స్థానిక సమస్యల పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నిస్తూ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తున్నారని తెలిపారు..

ఏటూరునాగారం సర్పంచ్‌గా శ్రీలత గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారని బీఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రామంలోని మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని చెబుతున్నారు. మహిళా నాయకత్వానికి ఆదర్శంగా నిలుస్తూ ప్రజలకు చేరువగా ఉంటున్నారని పేర్కొంటున్నారు...అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను కొనసాగిస్తూ వాటికి కొత్త రంగులు వేసి తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నారని లక్ష్మణ్‌బాబు విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టే ప్రచారాలకు కాలం చెల్లిందని, వాస్తవ పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు...అక్రమాలు, అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికార పార్టీ నేతల తీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల కంటే రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు..ములుగు జిల్లాలో గత 15 ఏళ్ల రాజకీయ పరిణామాలను ప్రజలు పరిశీలిస్తున్నారని లక్ష్మణ్‌బాబు అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా సమాధానం చెప్పే పరిస్థితి ఏర్పడిందని ఆయన వ్యాఖ్యానించారు...రాబోయే ఎన్నికల్లో ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తప్పదని, బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలిపారు...ములుగు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తన పట్టు కొనసాగిస్తోందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతుందనే ఆందోళనతోనే అధికార పార్టీకి చెందిన మంత్రులు, ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాల పేరుతో జిల్లాలో వరుస పర్యటనలు చేస్తున్నారని లక్ష్మణ్‌బాబు ఆరోపించారు...అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాలని, కేవలం ప్రచార ఆర్భాటాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన సూచించారు..అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు నెలల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారని, అయితే హామీల అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని లక్ష్మణ్‌బాబు విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని చెబుతూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని ఆరోపించారు...తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రజలు గుర్తించారని, రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలే తగిన సమాధానం చెబుతారని లక్ష్మణ్‌బాబు అన్నారు...ములుగు జిల్లాలో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని లక్ష్మణ్‌బాబు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల తీర్పు తమకు అనుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు..

# నేతివానిపల్లిలో అర్హులైన ప్రజలందరికీ పీవీసీ రేషన్ కార్డుల పంపిణీ....



**మల్దకల్ ఆగస్టు 21 :** గద్వాల జిల్లా నియోజకవర్గ నేతివానిపల్లి మరియు తాండ గ్రామలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం అధికారికంగా నిర్ధారించిన నూతన స్మార్ట్ పీవీసీ (ాఎజ) రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగింది. గ్రామ సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్, గ్రామ పంచాయతీ సెక్రటరీ నరేష్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్, సెక్రటరీ నరేష్ చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ఈ నూతన కార్డులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సరికొత్త పీవీసీ కార్డులు ఏటీఎం కార్డు తరహాలో ఎంతో పటిష్టంగా, మన్నికగా ఉంటాయని తెలిపారు. పాత కాగితపు కార్డులు త్వరగా చిరిగిపోయే అవకాశం ఉన్నందున, ప్రజల సౌకర్యార్థం డిజిటల్ ఫీచర్లతో కూడిన ఈ స్మార్ట్ కార్డులను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. ఈ కార్డుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియ మరింత సులభతరం మరియు పారదర్శకంగా మారుతుందని పేర్కొన్నారు.

గ్రామంలో అర్హులైన లబ్ధిదారులు ఎవరూ మిగిలిపోకుండా ప్రతి ఒక్కరికీ ఈ స్మార్ట్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బదిలీపై వచ్చిన శ్రీకాంత్ రెడ్డిని.

శాలువాతో సన్మానం చేసిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం సంగం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీపై వచ్చిన శ్రీకాంత్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానం చేసిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం సంఘం గ్రామం ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో తాడూరి లింగస్వామి బోయిని ప్రభాకర్ కాసుల శ్రీకాంత్ గౌడ్ తోకల బాల్రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్సై ని ఘనంగా సన్మానం చేసినారు.

# ఏళ్ల తరబడి సీసీ రోడ్డు కోసం ఎదురుచూపులు..!

- “అగ్రనేతల ఇళ్ల వద్దే అభివృద్ధి పనులా..?”
- “ప్రజా పాలనలో దళితవాడలపై చిన్న చూపు.!”
- “వర్షం పడితే నీటిమట్టంతో నిండుతున్న పంచాయతీ రోడ్లు.!”
- “పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం.!
- “ప్రజా పాలనలో ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఎక్కడ..?”



“వెంకటాపురం మండల ప్రతినిధి సి కె న్యూస్ ముల్తాని.”ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎస్సీ మత్రిగూడెం ప్రాంత ప్రజలకు కనీస రహదారి సౌకర్యం అందని ద్రాక్షగానే మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి సీసీ రోడ్డు కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఇప్పటివరకు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని వాపోతున్నారు..

వర్షాకాలం వచ్చిందంటే ఎస్సీ మత్రిగూడెం ప్రాంతంలోని పంచాయతీ రోడ్ల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. చిన్నపాటి వర్షానికే రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయి నీటిమట్టంతో నిండిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. బురద, గుంతలు, నిలిచిన మురుగునీటితో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, అత్యవసర పరిస్థితుల్లో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు...గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నప్పటికీ ఎస్సీ మత్రిగూడెం ప్రాంతానికి మాత్రం తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అగ్రనేతలు, పలుకుబడి ఉన్న వ్యక్తుల ఇళ్ల పరిసరాల్లోనే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందాల్సిన సమయంలో ఒక ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు...ఎస్సీ మత్రిగూడెం రహదారుల దుస్థితిపై స్థానికులు పలుమార్లు పంచాయతీ అధికారులకు సమాచారం అందించడంతో పాటు సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు చెబుతున్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో అధికారుల హామీలు కాగితాలకే పరిమితమయ్యాయా..? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలనతో ఏర్పడిన ప్రభుత్వంలో ప్రజా ఆదరణ కరువైందా..? అని ప్రశ్నిస్తున్నారు...ఎస్సీ మత్రిగూడెం ప్రాంతంలో తక్షణమే అధికారులు పర్యటించి రహదారి సమస్యను పరిశీలించాలని, సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత రహదారి నిర్మాణం చేపట్టి తమ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు...ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం పాలకుల బాధ్యత అని, అభివృద్ధి పనులు రాజకీయ పలుకుబడి ఆధారంగా కాకుండా అవసరాల ప్రాతిపదికన చేపట్టాలని ఎస్సీ మత్రిగూడెం వాసులు కోరుతున్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేసిన గ్రామ సర్పంచ్ యం. నార్య నాయక్



సి కె న్యూస్ ఈరోజు పెద్ద తాండ గ్రామంలో గ్రామ పంచాయతీ నందు ఉూా శివ శంకర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణి చేయడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిజిటల్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టడం జరిగింది. అందులో భాగంగా మన గ్రామంలోని ప్రజలకు పంపిణి చేయడం జరిగింది.మిగిలిన వాళ్ళు కూడా అందరు గ్రామ పంచాయతీ దగ్గరకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు లు తీసుకొని వచ్చి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకొని వెళ్ళగలరు అని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉూా శివ శంకర్ ,పంచాయతీ సెక్రెటరీ లక్ష్మాన్ నాయక్ వార్డు నంబర్స్ కిషోర్ నాయక్ ,,గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ద

## పొద్దుటూరు గ్రామంలో అమ్మవారి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగిన వరలక్ష్మీ వ్రతాలు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో ఎంతో విశిష్టమైన రోజు శ్రావణ శుక్రవారం అలాగే అమ్మలగన్న అమ్మ ఎంతో మహిమాన్వితం కలిగిన వరప్రదాయని శ్రీ వరలక్ష్మీ అమ్మవారి వ్రతం సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ హనుమ భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కోదండ రామాలయం ఆలయ అర్చకుల మంత్రోత్సరాల మధ్య అమ్మవారి అలంకరణ దివ్యమైన పూజలతో పరప్రదాయని శ్రీ వరలక్ష్మీ అమ్మవారి వ్రతం పూజా కార్యక్రమాలను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు అలాగే అమ్మవారి ఆశీస్సుల తో గ్రామ ప్రజలందరూ అష్టైశ్వర్యముతో సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములను స్వీకరించినారు ఈ కార్యక్రమం లో మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సొంత నిధులతో మొగిలిపాక గ్రామంలో ఎస్సీ కాలనీలో వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన ముద్ధసాని కిరణ్ రెడ్డి.

సి కె న్యూస్ అలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న మొగిలి పాక గ్రామంలో ఎస్సీ కాలనీలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది మీడియా ద్వారా ముద్ధసాని కిరణ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కొరతను ప్రత్యక్షంగా గుర్తించి ప్రజారోగ్య పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించి తన సొంత నిధులతో వాటర్ ఫిల్టర్ కు అవసరమైన సమగ్రిని సమకూర్చి ప్రారంభించడం జరిగిందని..మొదటి నెల ఫ్రీగా ఒక రూపాయి అమౌంటు లేకుండా వాటర్ అందించడం జరుగుతుందని,రెండో నెల నుండి ఒక క్యాన్కు వాటర్ కు మూడు రూపాయల చొప్పున చెల్లించడంఉంటుందని ప్రతి కుటుంబ సభ్యులు కార్డు తీసుకోవాలని మాట్లాడినారు గ్రామ అభివృద్ధి కోసం దేనికైనా సిద్ధంగా ఉంటానని గ్రామ ప్రజల ఆశీస్సులు వారి మన్ననాలు ఉన్నంతవరకు గ్రామ అభివృద్ధి కి సహా సహకారాలు అందిస్తానని మాట్లాడినారు.



వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం లో భాగంగా సహకరించిన గ్రామ పెద్దలకు గ్రామ సర్పంచి వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు యువకులు కు అభినందనలు మీడియా ద్వారా తెలిపినారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుచ్చయ్య ఉప సర్పంచ్ సయ్యద్ నాయకులు అజ్జు మత్స్యగిరి వార్డు నెంబర్లు యువకులు గ్రామ పెద్దలు ప్రజలు ఎస్సీ కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి ప్రదాత వాటర్ ఫిల్టర్ దాత శ్రీ ముద్దసాని కిరణ్ రెడ్డిని గ్రామ పెద్దలు యువకులు శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు.

## బాసు గోపాల్ గారి జన్మదిన వేడుకలు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గట్టు మండల బహుజన నాయకుడు, పిలిస్తే పలికే నాయకుడు, నమ్మిన వారికీ ఏ కష్టం వచ్చిన నేను వున్నాను అంటూ ముందడుగు వేసే మన యువ నాయకుడు అయినా మన బలగేరి దీ=ూ పార్టీ యువ నాయకుడు అయినా బాసు గోపాల్ అన్న కి ఇందువాసి దీ=ూ పార్టీ నాయకుల తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు

మీరు ఎల్లపుడు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సిరి సంపాదలతో వెలసిల్లలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము

మిమ్ముల్ని నమ్ముకుని మీ వెంట వుంటూ న్నా ఇందువాసి దీ=ూ పార్టీ నాయకులు అయినా మల్లభద్ది ఆంజనేయలు సిరికి చిన్న ఇంజన్న నెక్కి చిన్న తిమ్మప్ప స్వాగల బస్వారాజు మజ్జిగోని బాయి రంగప్ప
మల్లభద్ది తిమ్మప్ప స్వాగల కర్రెప్ప

## పాతర్లపాడులో మత సామరస్యానికి ప్రతీకగా పుల్లయ్య అంత్యక్రియలు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.పాతర్లపాడు గ్రామంలో తెల్లవారుజామున మృతి చెందిన తేలుకుంట్ల పురుషోత్తం అలియాస్ పుల్లయ్య అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో భాగంగా హిందూ మతానికి చెందిన పురుషోత్తం పాడెను ముస్లిం సోదరుడు షేక్ దస్తగిరి మోయడం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. మతాలకు అతీతంగా సోదరభావం, ఐక్యతను చాటిన ఈ ఘటన గ్రామంలో పలువురిని ఆకట్టుకుంది. మత సామరస్యం, మనుషుల మధ్య స్నేహబంధానికి ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది.




## రాత్రిపూట మా గ్రామానికి బస్సు పంపించండి మహాప్రభో




సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు గ్రామంలో బస్సు రాత్రి సమయంలో పెంచికలపాడు గ్రామంలో బస్సు రావటం లేదు వారం రోజుల నుంచి ఇలానే స్టేజి మీద దింపి పోతున్నారు అందుకే ఈరోజు పెంచికలపాడు గ్రామ ప్రజలు బస్సులను అడ్డుకోవడం జరిగినది. ఆర్టీసీ డిఎం వెంటనే స్పందించి మా గ్రామానికి యధా విధంగా రాత్రి సమయంలో బస్సు నడపాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

## అనుమతి లేని అక్రమ రవాణా పై చట్టరీత్యా చర్య తీసుకోబడును.

వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ.
సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.

వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా, ఈ రోజు అనగా తేదీ 21.08.2026 న అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి వేర్వేరుగా కేసులు నమోదు చేసి, సంబంధిత ట్రాక్టర్ డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు చేపట్టారు.

మొదటి ఘటనలో, ట్రాక్టర్ నంబర్ ూ30ూూ=7662లో మోటకొండూరు నుండి పులిగిల్ల గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ బోడసు ప్రవీణ్, =/శీ ముత్యాలపల్లి గ్రామం, భువనగిరి మండలం ను అదుపులోకి తీసుకుని, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నెం.224/2026 నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రెండవ ఘటనలో, ట్రాక్టర్ నంబర్ ూూ20ూ=7704లో మూసీ నది నుండి సంగెం గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ షేక్ గౌస్, ూ/శీ జహంగీర్‌ను అదుపులోకి తీసుకుని, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కూడా కేసు నెం.225/2026 నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకం, అక్రమ రవాణా మరియు అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వారిపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుంది మరియు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేసే వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో పాటు, సంబంధిత వ్యక్తులపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

ఇట్లు,
ఎస్.ఐ. ఆఫ్ పోలీస్
వలిగొండ పోలీస్ స్టేషన్

## బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలి.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.
భువనగిరి జిల్లా కేంద్రంలో న్యాయవాదుల నిరసన

భువనగిరి: బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా అనుసరిస్తున్న ఏకపక్ష, అప్రజాస్వామిక, రాజకీయ పక్షపాత వైఖరిని నిరసిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ూ×ూఖ) జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి కుమార్, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యాసాగర్ మాట్లాడుతూ---మనన్ కుమార్ మిశ్రా పద్నాలుగు సంవత్సరాలకు పైగా బీసీఐ చైర్మన్‌గా కొనసాగుతూ అధికారాన్ని వ్యక్తిగతంగా కేంద్రీకరించడం అభ్యంతరకరమన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏ రాజకీయ పార్టీకి అనుబంధ సంస్థ కాదని, దేశంలోని న్యాయవాదులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సిన స్వతంత్ర చట్టబద్ధ సంస్థ అని పేర్కొన్నారు.

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 2026 బ్యాచ్ పట్టభద్రులను న్యాయవాదులుగా నమోదు చేయవద్దని రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు జారీ చేయడం ఏకపక్షమైన, చట్టవిరుద్ధమైన చర్యగా విమర్శించారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర బార్ కౌన్సిళ్ల స్వతంత్రతలో జోక్యం చేసుకోవడం, ఓడిపోయిన వ్యక్తులను నామినేషన్ల ద్వారా అధికార స్థానాల్లోకి తీసుకురావడానికి ప్రయత్నించడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమన్నారు.

బీసీఐ స్వతంత్రత, గౌరవం, విశ్వసనీయతను కాపాడేందుకు మనన్ కుమార్ మిశ్రా వెంటనే చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కల్లూరి రవీందర్ రెడ్డి, బొడ్డు కిషన్, జిట్టా భాస్కర్ రెడ్డి, ఎస్ రాజేందర్ రెడ్డి,కే మల్లేష్ ,ఎస్ బాలాజీ, శంకర్, జైపాల్ రెడ్డి, శ్రీకాంత్, జంగయ్య కే కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. షూకూర్ ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల గద్వాల పట్టణంలోని 10వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. షూకూర్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డిశ్చార్జ్ అయ్యారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల నర్సింహులు యాదవ్ వారి నివాసానికి వెళ్లి షూకూర్ ని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కరాటే సత్యం , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంట భాస్కర్, ఇసాక్, మోసిన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** గద్వాల పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలోని విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జయలక్ష్మి నర్సింహులు యాదవ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారి సమస్యలు మరియు అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమానికి ఎల్లప్పుడూ సహకరిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో.. కౌన్సిలర్. ముత్యాల లక్ష్మి. కరాటే సత్యం. సీనియర్ నాయకులు వంట భాస్కర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## గుంతలు తవ్వారు.. కేబుల్ లాగారు.. పూడ్చడం మరిచారు

- నెల రోజులు గడిచినా గుంతలు పూడ్చని వైనం
- ప్రజలు, వాహనదారుల భద్రతపై అధికారుల నిర్లక్ష్యం



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** గద్వాల పట్టణంలోని కృష్ణారెడ్డి బంగ్లా నుంచి రాఘవేంద్ర కాలనీ వరకు అండర్‌గ్రౌండ్ కేబుల్ కోసం తవ్విన గుంతలు ప్రజలకు, వాహనదారులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. కేబుల్ వేసేందుకు గుంతలు తవ్వి దాదాపు నెల రోజులు గడుస్తున్నా వాటిని పూడ్చకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
కేబుల్ పనులు పూర్తయిన తర్వాత గుంతలను వెంటనే పూడ్చి రహదారిని ప్రయాణానికి అనువుగా చేయాల్సి ఉండగా, సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, సంబంధిత కౌన్సిలర్, వార్డు అధికారులు సైతం సమస్యను పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
కృష్ణారెడ్డి బంగ్లా సమీపంలో గద్వాల చీరల వ్యాపారం కోసం ఇతర ప్రాంతాల నుంచి నిత్యం వ్యాపారులు, వినియోగదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి రద్దీ ప్రాంతంలో రోడ్డుపై గుంతలు అలాగే ఉండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, చిన్నారులు ఈ మార్గంలో ప్రయాణించేటప్పుడు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఇక గద్వాలలో చిన్న వర్షానికే రోడ్లపైకి మురుగునీరు చేరే పరిస్థితి ఉంది. అలాంటి సమయంలో ఈ గుంతల్లో నీరు చేరితే అవి కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం మరింత పెరుగుతుందని ప్రజలు అంటున్నారు.
ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించి, కేబుల్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌తో గుంతలను వెంటనే పూడ్చించి రహదారిని సురక్షితంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కేబుల్ వేయడం ఎంత ముఖ్యమో, పనులు పూర్తయిన తర్వాత రోడ్డును యథాస్థితికి తీసుకురావడం కూడా అంతే బాధ్యత అనే విషయాన్ని సంబంధిత అధికారులు గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు చేసిన ఘనత పువ్వాడ అజయ్ కుమార్ కే దక్కుతుంది

మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్



**సి కే న్యూస్ ప్రతినిధి ఖమ్మం** జర్నలిస్టులకు 23 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, అందుకు సంబంధించి జీవో జారీ చేసిన ఘనత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అన్నారు.
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించి, వారి చిరకాల కోరికను నెరవేర్చేందుకు పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని కృషి చేశారని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలో 23 ఎకరాల భూమికి రాష్ట్ర కేబినెట్ నుంచి ఆమోదం తీసుకుని, ఆ స్థలాన్ని హౌసింగ్ సొసైటీకి బదలాయిస్తూ జీవో జారీ చేయించారని వివరించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమం విషయంలో విఫలమైందని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పువ్వాడ తీసుకున్న చొరవ చేసిన కృషి ఫలితంగా మంజూరైన ఇళ్ల స్థలాలను జర్నలిస్టులకు కేటాయించే ప్రయత్నం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని ఆరోపించారు.
జర్నలిస్టుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాత్రమేనని స్పష్టం చేశారు.
జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం.

**సికె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు గౌ,, శ్రీ కోరం కనకయ్య గారు,టేకులపల్లి మండలం, గోలియాతండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ్రావీఎ బాయ్స్ హాస్టల్ను అకస్మిక తనికి చేసి విద్యార్థులు ఉంటున్న వసతి గృహాన్ని, హాస్టల్ ప్రీమిసెస్ మొత్తాన్ని పరిశీలించి విద్యార్థులతో అక్కడ ఉన్న సమస్యలు మరియు వారు అభ్యశిస్తున్న విద్య గురించి అడిగి వారిని దిశ నిర్దేశించారు హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మీూా గారితో పాటు టేకులపల్లి పోలీస్ స్టేషన్ శ్రీ ఖ. తిరుపతి ా × గారు, ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ బోడ మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు మూడ్ శ్రీను, జాటోత్ రవీందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భోగాపురం ఎయిర్పోర్ట్ లో అదనపు వసూళ్లు ఆపాలి.



- ఆదాయాన్ని పెంచు కోవడానికి ప్రజలను పీక్కు తింటావా? చంద్రబాబు.
- జీఎంఆర్ తో బాబు, లోకేష్ ల లాలూచీ.
- స్థలాలిచ్చిన మత్స్యకారులకు ఒక్క ఉద్యోగం లేదు.
- వలస నాయకులు విశాఖ నుండి కోట్లు సంపాదించారు.
- విశాఖను సర్వనాశనం చేసే హక్కు మీకేక్కడిది.
- స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీ భరత్ ఎందుకు మాట్లాడటం లేదు.
- మేయర్ ఎలక్షన్లో వైసిపి తడాఖా ఏంటో చూపిస్తాం.
- కూటమి నేతల పై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి.

**విశాఖపట్నం, సి కె న్యూస్ ఆగస్ట్ 21:** భోగాపురం ఎయిర్ పోర్టులో అణువణువు ప్రజల నుండి అదనపు వసూళ్లు చేస్తూ పీక్కు తింటారా అంటూ మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ జిఎంఆర్ కి చౌక బేరానికి ముట్ట జెప్పిన కూటమి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాటాడారు. చంద్రబాబు తోడేలు తెలివితేటలతో జిఎంఆర్ కు చౌక బేరానికి మా మత్స్యకారుల స్థలాలను అప్పనంగా దోచిపెట్టడమే కాకుండా ఐదు వేల కోట్ల రూపాయలు బ్యాంకుల నుండి సమకూర్చారని అన్నారు. గతంలో ఎయిర్ ఇండియా అథారిటీ గిడ్డింగ్ నుండి కావాలనే తప్పించారన్నారు. మరో మూడు ప్రైవేట్ సంస్థలు పోటీకి వచ్చినప్పటికీ జిఎంఆర్ తో చంద్రబాబు లోకేష్ లు లాలూచీపడి విశాఖను సర్వనాశనం చేయడమే కాకుండా కేవలం కార్పొరేట్ సంస్థలకు, సోకాల్డ్ నేతలకి దోచుపెడుతున్నారని ఆరోపించారు. అన్ని హంగులు కలిగిన విశాఖ మహానగరం నుండి ఎయిర్ పోర్టును దూరం చేసి ఇక్కడి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వాసుపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న అధికారంలో ఉన్న స్థానిక నేతలుగానీ, విశాఖ నుండి కోట్లు సంపాదించిన స్థానికేతర నాయకులు గానీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఎంపీ భరత్ కి విశాఖ చరిత్ర తెలుసా అంటూ మండి పడ్డారు. ఎయిర్పోర్టు రాకముందే అయ్యన్న పాత్రుడు, రాజబాబు లాంటి వారు చౌకగా వందల ఎకరాలు మా మత్స్యకారుల నుండి దోచుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. భోగాపురం ఎయిర్పోర్ట్ కు అవసర మైన మౌలిక వసతులన్నీ జగన్ మోహన్ రెడ్డి పూర్తి చేస్తే, అధికారం లోకి వచ్చిన చంద్రబాబు జిఎంఆర్ తో ఒప్పందం కుదుర్చుకుని తాను పూర్తి చేసినట్టు డబ్బా కొట్టుకుంటున్నాడని ఆరోపించారు. మత్స్యకారుల నుండి తీసుకున్న స్థలాలతో ఏర్పాటు చేసిన ఎయిర్పోర్టులో వారికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. 5 వేల కోట్ల అప్పు పదేళ్లలో జిఎంఆర్ కు 10 ఏళ్ళల్లోనే వచ్చేస్తుందన్నారు. కానీ ప్రజల నుండి పార్కింగ్ ఫీజుల నుండి ప్రయాణికులు వెళ్లి తిరిగి రావడం ప్రయాణమయ్యే చార్జీలు వరకు ఢిల్లీ, ముంబై ఎయిర్పోర్టులను మించి 5 రెట్లు వసూలు చేయడం దారుణం అన్నారు. ఢిల్లీ, ముంబైలలో కేవలం 125 రూపాయలు డిపార్చర్ పాసింజర్ నుండి వసూలు చేస్తే భోగాపురం ఎయిర్పోర్టులో 770 రూపాయలు అదనంగా వసూలు చేయడం విడ్డూరమన్నారు. 700 రూపాయలు బేరానికి వచ్చే టాక్సీ డ్రైవర్లకు రెండు గంటలకు రూ.600 పార్కింగ్ వసూలు ఏమిటని వాసుపల్లి మండి పడ్డారు. ఫ్లైట్ ల్యాండింగ్ పాసింగ్ చార్జెస్ గమనిస్తే బోయింగ్ 747 ఫ్లైట్ 400 మంది ప్రయాణికులను తీసుకువస్తే ఏడు లక్షలు జిఎంఆర్ కి కట్టాలన్నారు. ఇలా 100 ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్, టేక్ ఆఫ్ లతో రోజుకి ఐదు కోట్లు కాగా పది సంవత్సరాలకు 18,250 కోట్లు జిఎంఆర్ కు ఆదాయం సమకూరుతుందన్నారు. అదే కాకుండా కార్గో ల్యాండింగ్స్ చార్జీలు ఇక దేవుడికే ఎరుక అంటూ వాసుపల్లి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పార్కింగ్ పేరుతో వాహనాల నుండి 10 సంవత్సరాలకు అంచనా వేస్తే సుమారు రూ. 600 కోట్లు వసూలు చేస్తున్నారన్నారు. ఇక కమర్షియల్ స్పేస్, డెవలప్మెంట్, హాస్పిటాలిటీ, జిఎంఆర్ బిజినెస్ ఇలా 10 సంవత్సరాలకు కోట్లాది రూపాయలు అదనంగా వస్తున్నాయన్నారు. మా స్థానిక మత్స్యకారులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు లోకేష్ చేస్తున్న దగా పై ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయన్నారు. వైసీపీ అధికారం లోకి వస్తే విశాఖ ఎయిర్పోర్టులో ఉద్యోగాలు పోగొట్టుకున్న వారికి 10 లక్షలు ఇస్తామని తమ అధినేత జగనన్న భరోసా ఇచ్చారనన్నారు. విశాఖపట్నం ఎంత కుట్ర జరుగుతున్న ప్రజలు నమ్మి ఓటు వేసిన పవన్ కళ్యాణ్ ప్రశ్నించకుండా ఎందుకు దూరంగా ఉన్నారన్నారు. కనీసం క్యాబినెట్ సమావేశాలకు కూడా వెళ్లడం లేదని అన్నారు. విశాఖపట్నం కి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని వాసుపల్లి హెచ్చరించారు. విశాఖ ఎయిర్పోర్టును కొనసాగించడమే కాకుండా జిల్లాకు ఒక ఎయిర్పోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బండారు సత్యనారాయణ, అయ్యన్న పాత్రుడు వాళ్ల కుమారుడు విశాఖ ద్వారానే ఉన్నత పదవుల్లో ఉన్నారన్న సంగతి గుర్తుంచు కోవాలన్నారు. గణబాబు, విష్ణు కుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎంపీ భరత్ ఇప్పటి కైనా విశాఖ పై జరుగుతున్న అన్యాయం పై నోరు మెదపకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని వాసుపల్లి హెచ్చరించారు. మేయర్ ఎలక్షన్లో వైసిపి తడాఖా ఏంటో చూపిస్తామని వాసుపల్లి ఈ సందర్భంగా తెలిపారు.

గూగుల్ ఒక్క పైసా ఇస్తే.. విశాఖ రూపురేఖలు మారిపోతాయి..

దేశంలో ఏ రాష్ట్రం ఒప్పుకోని గూగుల్ సెంటర్ ను ఆంధ్రాలో విశాఖకు చంద్రబాబు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ఇప్పటికే నీటి సమస్యతో ప్రజలు అల్లాడిపోతున్నారనీ వాసుపల్లి గణేష్ అన్నారు. ఢిల్లీ కి మించిన పొల్యూషన్ తో ప్రశాంత మైన విశాఖ నాశనం అయిపోతుంది. అయినా సరే విశాఖ ఎంపీ భరత్ కప్పిపుచ్చే మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారన్నారు. టీఎంసీ అంటే కూడా తెలియని భరత్ హాస్యాస్పద వ్యాఖ్యలు చేయడం విడ్డూరమన్నారు. గూగుల్ డేటాకు 160 కోట్ల లీటర్ల నీరు రోజుకి కావాలన్నారు. గూగుల్ సెంటర్ పది పైసలు ఇస్తే రోజుకి 16 కోట్ల అవుతుంది అన్నారు. విశాఖ అభివృద్ధికి మున్సిపల్ కార్పొరేషన్ ఏడాది బడ్జెట్ 4,500 కోట్లు కేటాయిస్తుంది. అదే బడ్జెట్ కి మించి
ఒక్క పైసా గూగుల్ నుండి వసూలు చేస్తే 4,800 కోట్లు సంవత్సరానికి వస్తాయని వాసుపల్లి అంచనా వేశారు. ఈ బడ్జెట్ తో వసాక రూపురేఖలు మారుతాయి అని, మీకు చేతకాకపోతే వైసీపీ అధికారం లోకి వచ్చిన వెంటనే చేసి చూపిస్తామని వాసుపల్లి సవాల్ విసిరారు. అప్పనంగా గూగుల్ సెంటర్ కు వేల ఎకరాలు ఇచ్చిన చంద్రబాబు లోకేష్ కి వారి స్వలాభాలు తప్ప విశాఖ అభివృద్ధి కానీ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్టదని వాసుపల్లి గణేష్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ దొడ్డి బాపు ఆనంద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్యి డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ, జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ చోడిపిల్లి శివ, సౌత్ ఏస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, అంబటి అప్పలరాజు, శివ రెడ్డి, చేపల రాజు తదితరులు పాల్గున్నారు.

# రేబాక గూడుపమ్మ తల్లి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు





**పల్లెల్లో శోభాయమానంగా వరలక్ష్మీ వ్రతాలు**

**నక్కపల్లి, సి కె న్యూస్ ఆగష్టు 21:** మండలంలో రేబాక గూడుపమ్మ తల్లి ఆలయంలో వరలక్ష్మి దేవి వ్రతం పురస్కరించుకుని శుక్రవారం పెద్ద ఎత్తున మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. పల్లెల్లో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతం ఆచరించిన మహిళా భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు వందలాది మంది అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు గోత్రనామాలతో ప్రత్యేకంగా అభిషేకాలు జరిపించారు. 108 మందికి వస్త్ర ప్రసాదంగా జాకెట్లు, అమ్మవారి రూపులు, ఒక్కొక్కరికి 9 చామంతి పువ్వులు. 9 గాజులు, 9 పసుపు కొమ్ములు అందజేశారు. అమ్మవారి హారతి అనంతరం భస్మాధారణ కొరకు స్వచ్ఛమైన దేశీయ గో మయంతో తయారుచేసిన పిడకలు అందజేసారు. ఉదయం నుండి అమ్మవారి ఆలయంలో భక్తులు తాకిడితో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలిగిపోయింది. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.